ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
గురువారం | 17 సెప్టెంబరు , 2026 | పేజీలు : 5

## ఉత్తమ ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ సన్మానం

**ప్రజాపక్షం/డిండి;** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం మండలంలోని సినియర్ ఉపాధ్యాయులను మండల పరిషత్ కార్యాలయంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను వారి సేవలకు గుర్తింపుగా మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా బ్రహ్మచారి, నారాయణరెడ్డి, సరోజ, దివ్యశ్రీ, కవిత, ఈశ్వరమ్మ, విజయలక్ష్మి, మధు, సంతోషి, వరలక్ష్మి , సుజాత, వెంకటేష్, కృష్ణవేణి, రాములను సన్మాంచారు. ఈకార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సింహా, ఎంపివో జంగయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గీతాంజలి, శ్రీను, ఉపాధ్యాయ సంఘం బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## వీరులను కడుపులో దాచుకున్న త్యాగాల తల్లి గుండ్రాంపల్లి

### రజాకార్ల అరాచకాలకు ఎదురు తిరిగిన మరో జలియన్‌వాలాబాగ్..

### తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నెత్తుటి సాక్ష్యంగా నిలిచిన పోరాట గడ్డ

### భారీ స్తూపం రూపంలో అమరులను స్మరించుకుంటున్న ప్రజలు

**ప్రజాపక్షం/ నల్లగొండ:** తెలంగాణ విముక్తి సాయుధ పోరాట చరిత్రలో గుండ్రాంపల్లి పేరు ఒక విషాద ఘట్టానికి, అదే సమయంలో ప్రజా ప్రతిఘటనకు ప్రతీకగా నిలుస్తుంది. నిజాం నిరంకుశత్వానికి,రజాకార్ల అరాచకాలకు,దొరల దౌర్జన్యాలకు ఎదురొడ్డి నిలిచిన పోరాట గడ్డ.అమరవీరుల త్యాగాలు, పోరాటాలు, నెత్తుటి బలిదానాలు ఈ నేల చరిత్రలో చెరగని ముద్రలుగా నిలిచిపోయాయి.స్వేచ్ఛ కోసం ప్రాణాలను అర్పించిన అమరుల జ్ఞాపకాలను తన గుండెల్లో దాచుకున్న ఈ పల్లె..భావితరాలకు పోరాట స్ఫూర్తిని అందిస్తున్న చారిత్రక నేల.

నిజాం పాలన చివరి దశలో తెలంగాణ పల్లెల్లో భూస్వామ్య దోపిడీ, వెట్టిచాకిరీ,రజాకార్ల హింస ప్రజల జీవితాలను అతలాకుతలం చేశాయి. పేద రైతులు, కూలీలు, సామాన్య ప్రజలు భయంతో బతకాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. అయితే ఆ భయమే ఒక దశలో తిరుగుబాటుగా మారింది.

సూర్యాపేట తాలూకా వర్ధమానుకోట నుంచి జీవనోపాధి కోసం గుండ్రాంపల్లికి వచ్చిన సయ్యద్ మక్బూల్ ఖాసీం రజ్వీ అనుచరుడిగా దౌర్జన్యాలకు పాల్పడినట్లు స్థానిక చారిత్రక కథనాలు,అందుబాటులో ఉన్న వివరా లు పేర్కొంటున్నాయి. అతడి దౌర్జన్యాలకు వ్యతిరేకం గా గుండ్రాంపల్లి ప్రజలు ఎర్రజెండా నీడలో ఒక్కటయ్యారు.

**నెత్తుటితో తడిసిన బావి..గుండ్రాంపల్లి విషాదం**

ఈ నేల చరిత్రను నిశ్శబ్దంగా మోస్తున్న సాక్ష్యంగా ప్రజల జ్ఞాపకాల్లో నిలిచింది.ఆ ప్రదేశాన్ని చూసిన ప్రతిసారీ గతంలోని హింస, కన్నీళ్లు, ఆవేదన మనసును కలచివేస్తాయి.ప్రజల ప్రతిఘటనకు ప్రతీకారంగా సయ్యద్ మక్బూల్ మారణహోమానికి పాల్పడ్డాడని స్థానిక చారిత్రక కథనాలు చెబుతున్నాయి.సుమారు 200 మందిని ఊచకోత కోసి,మసీదు పక్కన ఉన్న బావిలో పడేసిన ఘటన ఈ ప్రాంతాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తిందని పేర్కొంటున్నాయి.ఆ బావి కేవలం నీటిని నిల్వ చేసే ప్రదేశం కాదు..అమాయకుల రక్తంతో నిండిన నెత్తుటి సాక్ష్యం.ఆ ఘటన పరిసర గ్రామాలను ఒక్కసారిగా కుదిపేసింది.గ్రామ చరిత్రలో అమరుల త్యాగాలకు గుర్తుగా భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో భారీ స్తూపాన్ని నిర్మించారు. ప్రతి ఏటా అమరవీరుల వర్ధంతి, సంస్మరణ కార్యక్రమాల సందర్భంగా సిపిఐ శ్రేణులు,ప్రజలు అక్కడికి చేరుకుని అమరులకు నివాళులర్పిస్తున్నారు. ఈ స్తూపం కేవలం నిర్మాణం కాదు..గత పోరాటాలకు గుర్తుగా,అమరుల త్యాగాలకు ప్రతీకగా నిలుస్తోంది. నేటి తరానికి గుండ్రాంపల్లి చరిత్రను పరిచయం చేస్తూ, పోరాట స్ఫూర్తిని అందించే స్మారక చిహ్నంగా నిలిచింది.

**దళాల ప్రతిఘటన..పారిపోయిన మక్బూల్**

గుండ్రాంపల్లి పరిసర గ్రామాల్లో ప్రజలపై సాగిన దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు దళ నాయకులు ప్రతిఘటనను కొనసాగించారు. పలివెలకు చెందిన కొండవీటి గుర్నాథరెడ్డి, బీబీనగర్ బ్రాహ్మణపల్లికి చెందిన కోదండ రాంరెడ్డి తదితరులు సయ్యద్ మక్బూల్‌పై దాడులకు నాయకత్వం వహించినట్లు చారిత్రక కథనాల్లో పేర్కొనబడింది.ఈ దాడుల నేపథ్యంలో మక్బూల్ తన క్యాంపులు, స్థావరాలను వదిలి పారిపోయాడని స్థానిక చరిత్ర చెబుతోంది. అనంతరం అతడి కుటుంబ సభ్యులు, సహకరించిన వారిపై కూడా దళసభ్యులు దాడులు చేసినట్లు కొన్ని కథనాలు నమోదు చేస్తున్నాయి.చరిత్రను అర్థం చేసుకోవాలంటే ప్రజలపై జరిగిన దౌర్జన్యాలతో పాటు,వాటికి ప్రతిస్పందనగా చోటుచేసుకున్న హింసను కూడా వాస్తవికంగా పరిశీలించాలి. అమరుల త్యాగాలను స్మరించుకోవడం అంటే గతంలోని బాధలను, పోరాటాలను, వాటి పరిణామాలను నిజాయితీగా గుర్తించడం.

**త్యాగాల నుంచి అభివృద్ధి వైపు..**

ఒకప్పుడు రజాకార్ల అరాచకాలకు,నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా తిరుగుబాటుకు కేంద్రంగా నిలిచిన గుండ్రాంపల్లి నేడు కాలంతో పాటు మార్పును చవిచూస్తున్న పల్లె. ఎన్నో గాయాలు,త్యాగాలు,కన్నీటి జ్ఞాపకాలను తనలో దాచుకుని అభివృద్ధి బాటలో పయనిస్తోంది.అమరవీరుల జ్ఞాపకాలను భావితరాలకు అందించడం,పోరాట గాథలను పాఠ్యాంశాలుగా,పరిశోధనలుగా,స్మారక చిహ్నాలుగా నిలపడం కూడా అభివృద్ధిలో భాగమే,నెత్తుటి బావి వంటి చారిత్రక ప్రదేశాల ప్రామాణికతను పరిశోధించి,వాటి వివరాలను భద్రపరచాలి.ఈ నేలపై ప్రాణత్యాగం చేసిన అమరుల పేర్లు, వారి కుటుంబాల జ్ఞాపకాలు,స్థానిక ప్రజల మౌఖిక చరిత్రలను సేకరించాలి. అప్పుడే ఈ పల్లె పోరాట గాథ భవిష్యత్ తరాలకు సజీవ పాఠంగా నిలుస్తుంది...చరిత్రను కాపాడుకుందాం.. అమరవీరుల జ్ఞాపకాలను గుండెల్లో పదిలపరుచుకుంటూ.. చరిత్రను భావితరాలకు అందిద్దాం... ఇప్పటికైనా మృతవీరులను తలుచుకుందాం..పదండి గుండ్రాంపల్లికి...త్యాగాల తల్లికి వందనం...పోరాట గడ్డకు శతకోటి నమస్కారాలు




## మేళ్లచెరువును వణికిస్తున్న జ్వరాలు

### కరువు కోరల్లో చిక్కి

### వైద్య ఖర్చుల భారంతో నలిగిపోతున్న ప్రజలు

### పది రోజులుగా కనిపించని ప్రభుత్వ డాక్టర్...

### ప్రభుత్వ దవాఖానాకి వెళ్లినా తప్పని తిప్పలు...



వివరాలు మెయిన్‌లో

## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవానికి ఏర్పాట్లు పూర్తి



వివరాలు మెయిన్‌లో



## పుల్లెంలలో ఘనంగా పోషక ఆహార వారోత్సవాలు

**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండలం పుల్లెంల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషక ఆహార వారోత్సవాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గ్రామ సర్పంచ్ ముక్కాంల వెంకన్న యాదవ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకన్న యాదవ్ మాట్లాడుతూ చిన్నారులు , గర్బిణీలు ,బాలింతలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని అన్నారు. పోషకాహారం ద్వార ఆరోగ్యకరమైన జీవనానికి పునాది పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ యాదమ్మ , ఉప సర్పంచ్ సిహెచ్ ఊషయ్య , పంచాయితీ కార్యదర్శి అంజయ్య , డాక్టర్ సులసి , ఎఎన్ఎం మంజుల , ఆశా మరియమ్మ , అంగన్వాడీ టీచర్లు గండు ధనలక్ష్మి, ఎ, లక్ష్మమ్మ , పి. ధనలక్ష్మీ , సిబ్బంది , చాన్నారులు , తల్లులు తదితరులు పాల్గొన్నారు.

### పోషణ మాస కార్యక్రమం



**ప్రజాపక్షం/మర్రిగూడ** : మండలంలోని రాజాపేట తండా అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సామ యశోద మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పోషకాహారం పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. .కార్యక్రమంలో సర్పంచ్ వెంకట్ రెడ్డి,ఉప సర్పంచ్ కుర్ర సునీత, వార్డు సభ్యులు ఆమోస్,కోర్ర శంకర్,పంచాయతీ కార్యదర్శి కిరణ్,అంగన్‌వాడీ టీచర్ శారద,తల్లులు,చిన్నారులు పాల్గొన్నారు.

## భూమి, భుక్తి, విముక్తి కోసం తెలంగాణ సాయుధ పోరాటం

**ప్రజాపక్షం/నేరేడుచర్ల** : తెలంగాణ సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, విముక్తి కోసం జరిగిందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామంలో జరిగిన వీర తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా సాయుధ పోరులో అమరులైన వారి స్తూపాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సెప్టెంబర్ 17ను ప్రజాస్వామ్య దినంగా కాకుండా విమోచన దినంగా పేరు మార్చి ప్రజల మధ్య మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. మండల కార్యదర్శి సిరికొండ శీను అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కందగట్ల అనంత ప్రకాష్, కొదమగుండ్ల నగేష్, నీల రామ్మూర్తి, మర్రి నాగేశ్వరరావు, అల్వాల శ్రీధర్, మామిడి నాగసైదులు పాల్గొన్నారు.



## 36వ డివిజన్‌లో ఎన్నికల వాగ్దానాల అమలు ప్రశంసనీయం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 36వ డివిజన్‌లో ఎన్నికల హామీల అమలు ప్రశంసనీయమని మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి అన్నారు.బుధవారం 36వ డివిజన్‌లోని రుద్ర సేన కార్యాలయంలో కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు నిత్యావసర సరుకులు, మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మేయర్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడం అభినందనీయమని,డివిజన్ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు..కీ సొల్యూషన్స్ సీఈవో జ్యోతి రెడ్డి మాట్లాడుతూ రుద్ర సేన,జ్యోతి రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళల విద్యాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తనవంతుగా కృషి చేస్తామని తెలిపారు.కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ 36వ డివిజన్ కార్పొరేటర్ గంట్ల అనంతరెడ్డి మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల్లో భాగంగా నిరుపేద వృద్ధులకు నిత్యావసర సరుకులు, మందులు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.రానున్న రోజుల్లో డివిజన్‌లోని మహిళలకు ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ అందించడంతో పాటు,డివిజన్ ప్రజల సహకారంతో పార్కును ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని వెల్లడించారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి,కీ సొల్యూషన్స్ సీఈవో జ్యోతి రెడ్డి ,కార్పొరేటర్లు కేశాని వేణుగోపాల్ రెడ్డి,బోయినపల్లి శ్రీనివాస్,పలువురు ప్రజాప్రతినిధులు, రుద్రసేన సభ్యులు పాల్గొన్నారు.

## కృష్ణ కాలనీ గణేష్ ఉత్సవ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని వార్డు కౌన్సిలర్ ఆడావత్ మనోజ్‌కుమార్ కోరారు. బుధవారం పట్టణంలోని కృష్ణ కాలనీ జంక్షన్ గణేష్ ఉత్సవ కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గణేష్ ఉత్సవాల్లో భాగంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు పూర్తయిన తర్వాత కాలనీవాసులు నూతన కమిటీని ప్రకటించారు. ఉత్సవ కమిటీ గౌరవ సలహాదారులుగా వార్డు కౌన్సిలర్ ఆడావత్ మనోజ్‌కుమార్, దిలావర్‌పూర్ సర్పంచ్ బెజ్జం సాయి, గౌరవ అధ్యక్షుడిగా ధానావత్ నానిక్యానాయక్, అధ్యక్షుడిగా ధీరావత్ హనుమానాయక్ ఎంపికయ్యారు. ఉపాధ్యక్షుడిగా ధీరావత్ శంకర్‌నాయక్, ప్రధాన కార్యదర్శిగా పాలడుగు శివకుమార్, సంయుక్త కార్యదర్శులుగా కత్తెర రవీందర్ రెడ్డి, శేషగిరి, కోశాధికారిగా కేతావత్ మాతృనాయక్, కార్యవర్గ సభ్యులుగా కోడి చంద్రశేఖర్, ఆంజనేయులు, భాస్కర్, రుద్ర ప్రతాప్, మురళి, రవి, తులసిరాంలను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నాయకులను కాలనీవాసులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, కేజేఆర్ కాలనీ సర్పంచ్ సిద్ధునాయక్, భీమ్లానాయక్, భాషానాయక్, సీతారాంనాయక్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సంక్షేమమే టిపియుఎస్ లక్ష్యం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఉపాధ్యాయుల సంక్షేమం, సమస్యల పరిష్కారమే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) ప్రధాన లక్ష్యమని సంఘ నాయకుడు గుడిపాటి కోటయ్య తెలిపారు. బుధవారం మండలంలోని వివిధ పాఠశాలల్లో నిర్వహించిన టిపియుఎస్ సభ్యత్వ అభయాన్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ కోసం సంఘం నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సంబంధించిన పిఆర్సీ, డిఎలతో పాటు పలు పెండింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. అలాగే కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల (కెజిబివి) ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలని, 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలన్నీ పరిష్కారమయ్యే వరకు టిపియుఎస్ పోరాటం కొనసాగుతుందన్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు డొంకల వెంకటేశ్వర్లు, కర్ణాటి రామిరెడ్డి, శ్రీనివాస్‌నాయక్, దేవేందర్, జైపాల్‌రెడ్డి, రాము, భాస్కర్‌రెడ్డి, రాజు, యాదగిరి, శాంతకుమారి, రాధా, మంగమ్మ, కవిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జాబ్‌మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొనాలి



**ప్రజాపక్షం/నేరేడుచర్ల** : ఈనెల 19న కోదాడ పట్టణంలో నిర్వహించే మెగా జాబ్‌మేళా కార్యక్రమంలో అర్హులైన నిరుద్యోగ యువతీ, యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ కొణతం చిన వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం నేరేడుచర్ల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సమాజంలో పట్టిపీడిస్తున్నటువంటి విషయాలలో నిరుద్యోగ సమస్య చాలా ఇబ్బందికరంగా మారిందన్నారు. అటువంటి పరిస్థితుల్లో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ పట్టణంలోని సిసి రెడ్డి కాన్వెంట్‌లో నిర్వహించబడే మెగా జాబ్‌మేళాలో నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొందాలని కోరారు. సుమారు రాష్ట్రవ్యాప్తంగా 300 కంపెనీలు జాబ్‌మేళా కార్యక్రమానికి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, వైస్ చైర్మన్ నూకల సందీప్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ప్రకాష్, కట్ట రామారావు, రాచకొండ అజయ్, యామిని వీరయ్య, కౌన్సిలర్లు ఇంజమూరి శ్రీకాంత్, నన్నెపంగ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## డంపింగ్ యార్డ్ పరిశీలన

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత వేగవంతం చేసి చెత్త సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని మున్సిపల్ కమీషనర్ శ్రీజారెడ్డి అన్నారు. బుధవారం పట్టణ పరిధిలోని డంపింగ్ యార్డ్‌ను ఆమె సందర్శించి యార్డ్‌లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులు, పట్టణం నుండి రోజువారీగా సేకరిస్తున్న తడి, పొడి చెత్త నిర్వహణ తీరుతెన్నులను పరిశీలించారు. చెత్త తరలింపు, వ్యర్థాల ప్రాసెసింగ్ విధానంపై అధికారులతో చర్చించి సూచనలు చేశారు. పట్టణ ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా డంపింగ్ యార్డ్ వద్ద ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. వ్యర్థాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా చర్యలు వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలకృష్ణ, కోడిరెక్క ఇంద్రకుమార్, బండి యాదిరెడ్డి, రుణాల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్లు, వార్డు ఇన్‌చార్జిలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 22ఏ నిషేధిత జాబితా నుంచి పేదల భూములను తొలగించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రాష్ట్రంలో 22ఏ నిషేధిత జాబితా నుంచి పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల భూములు, ఇళ్లను వెంటనే తొలగించాలని తెలుగుదేశం నాయకుడు పోగుల సైదులు గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ పట్టా భూములు, గతంలో సేల్ డీడ్ అయిన ప్లాట్లు, ఇళ్లను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వమే స్థానికంగా రోడ్లు, విద్యుత్, నీరు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలు కల్పించిన ప్రాంతాల్లో రెండు దశాబ్దాలుగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేదల ఆస్తులను ఈ జాబితాలో చేర్చడం సరికాదన్నారు. పట్టాదారు భూహక్కు పత్రాలు ఉండి, ఏళ్లుగా అనుభవంలో ఉన్న భూములను సైతం 22ఏ పరిధిలోకి తేవడంతో ప్రజలు ఆర్థిక అవసరాలకు ఆస్తులను విక్రయించుకోలేక ఇబ్బందిపడుతున్నారని పేర్కొన్నారు.

## నయా జమీందారీ విధానాలపై పోరాడాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో రైతాంగ సమస్యలపై ఉద్యమించడమే నేటి ప్రధాన కర్తవ్యం. బుధవారం మిర్యాలగూడ మండలంలోని గూడూరులో తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవం, జాతీయ మహాసభల నిధుల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జు కృష్ణన్ అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. భూమి, భుక్తి కోసం దొడ్డి కొమరయ్య, ఐలమ్మ సాగించిన వీరోచిత పోరాటం వల్ల 10 లక్షల ఎకరాల భూమి పేదలకు దక్కిందని చెప్పారు. కేంద్రంలోని ప్రభుత్వం బడా కార్పొరేట్లకు లబ్ధి చేకూరుస్తూ భూసేకరణ, అటవీ హక్కుల చట్టాలను నీరుగారుస్తోందని ఆరోపించారు. నల్గొండలో నిర్వహించే ఏఐకేఎస్ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ జాతీయ నాయకుడు జూలకంటి రంగారెడ్డి, వెంకట్, పోతినేని సుదర్శన్, తీగల సాగర్, ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి, వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్‌చంద్ర, బొగ్గారపు కృష్ణయ్య, వరలక్ష్మి , గోవర్ధన పాల్గొన్నారు.

## నేడే మండల సమీక్షా సమావేశం

**ప్రజాపక్షం/వేములపల్లి:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి 45 రోజులకు ఒకసారి నిర్వహించే మండల సమీక్ష సమావేశం గురువారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జ్యోతి తెలిపారు.ఈ సమావేశంలో గత 45 రోజుల క్రితం జరిగిన అభివృద్ధి పనులపై సమీక్ష ఉంటుందని ముమ్ముందు జరగబోయే కార్యక్రమాలపై ప్రణాళిక ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ప్రజా ప్రతినిధులు.ప్రజా సంఘాలు.యువజన సంఘాలు హాజరు కావాలని ఆమె అన్నారు.



## పేదవారికి ఆర్థిక సాయం చేయడానికి సిద్ధం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** పేద వారికి ఆర్థిక సహాయం చేయడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని ఆర్యవైశ్య ప్రముఖులు యామా ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన నిరుపేద ఆర్యవైశ్య కుటుంబంలో తల్లిదండ్రులు చల్లా పాండరయ్య సువర్ణలు మూగవారు, ఇద్దరు కుమార్తెలు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడంతో బుధవారం వారికి సూర్యాపేటకు చెందిన ఆర్యవైశ్య మిత్రులందరూ కలిసి రూ.12,500 ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలో ఆర్యవైశ్యలు సేవాగుణం కలవారన్నారు. ఈ కార్యక్రమంలో కలకోట లక్ష్మయ్య, పోతుగంటి వెంకటేశ్వర్లు, తప్సి గాంధీ, నీలా శ్రీనివాస్, బెలిదె వెంకన్న, చల్లా సత్యనారాయణ, వనమా నరసింహారావు, కొండ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత




**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని చౌటుప్పల్ ట్రాఫిక్ సిఐ నందగిరి వెంకటేశం అన్నారు.పట్టణ కేంద్రంలోని మాతృశ్రీ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు బుధవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు,వాహనదారులు రహదారి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని కోరారు.రాంగ్ రూట్‌లో వాహనాలను నడపడం,అధిక వేగం,ట్రిపుల్ రైడింగ్ వంటి చర్యలు చాలా ప్రమాదకరమని అన్నారు. రోడ్డు నిబంధనలు పాటిస్తూ వాహనాలను నడిపితే చాలా వరకు రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సైదిరెడ్డి, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది,అధ్యాపకులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్ర నూతన భవనానికి శంకుస్థాపన

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్ :** మండలంలోని లింగాల గ్రామంలో నూతన అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. గ్రామ సర్పంచ్ గార్లపాటి స్వర్ణ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ నిర్వహించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులు, గర్భిణులు, బాలింతల ఆరోగ్య రక్షణకు, చిన్నారి పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు ఈ నూతన భవన నిర్మాణం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రణపంగ లచ్చయ్య, ఏఈ శ్రీకాంత్ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి జానయ్య, వార్డు మెంబర్లు జూకురీ అంజయ్య, మామిడి కృష్ణయ్య, సురభి నాగరాజు, మల్లెపల్లి దుర్గారావు, మామిడి చంద్రం, సుంకరి నాగభూషణం పాల్గొన్నారు.



## ఉత్తమ్‌పై విమర్శలు చేస్తే సహించేది లేదు

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** తెలంగాణ రాష్ట్ర ప్రజా సంక్షేమమే ధ్యేయంగా హుజూర్‌నగర్, కోదాడ నియోజక వర్గాల అభివృద్ధికై అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర భారీ నీటిపారుదల, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు పద్మావతి రెడ్డిలపై మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య అడ్డగోలుగా విమర్శలు చేస్తే సహించేది లేదని ఐఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, జడ్ఆర్‌యుసిసి మాజీ మెంబర్ యరగాని నాగన్న గౌడ్ హెచ్చరించారు. బుధవారం హుజూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 19న కోదాడలో నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్‌మేళాను ఉద్దేశించి మాజీ ఎమ్మెల్యే బొల్లం



మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యలను నాగన్న గౌడ్ ఘాటుగా ఖండించారు. ఈ సమావేశంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ, రాష్ట్ర ప్రచార కార్యదర్శి బంటు చుక్కయ్య, బెల్లంకొండ గురవయ్య, చిట్యాల అమర్‌నాథ్ రెడ్డి, మేళ్లచెర్వు ముక్కంటి, మద్దం నాగేందర్, గుంటుక కరుణాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/చండూరు:** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వార మంజూరైన చెక్కులను పుల్లెంల గ్రామంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో పాలకూరి యాలాద్రి 50వేలు,బోయపల్లి కేదారి 18వేలు, పల్లపు సువర్ణ 25వేల 500 రూపాయలతో మంజూరైన సీఎంఆర్ ఎఫ్ చెక్కులను గ్రామ సర్పంచ్ ముక్కాముల వెంకన్న యాదవ్ , మాజీ ఎంపిటిసి సీత యాదయ్య లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ముక్కాముల వెంకన్న యాదవ్ మాట్లాడుతూ పేద , మధ్యతరగతి కుటుంబాలకు సీఎం సహాయనిధి ఎంతో అండగా నిలుస్తుందని అన్నారు. అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వార అందుతున్న ఆర్థిక సహాయం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. మాజీ ఎంపిటిసి సీత యాదయ్య మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి చెక్కులు మంజూరు కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో గండు వెంకట్ గౌడ్ , గండు కేషవులు , ఎం.కాంత్రి, రాసాల మంజు ల వెంకన్న, శ్రీను, వెంకన్న, అంజయ్య, లింగయ్య ,ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవ కమిటీకి బిఎల్ఆర్ కానుక 5116

**ప్రజాపక్షం/వేములపల్లి:** గణేష్ మండపంలో ధూప దీప నైవేద్యాల ఖర్చులకు మిర్యాలగూడ నియోజకవర్గ ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) కానుక 5116 రూపాయలను బుధవారం మండల యువజన నాయకులు దైద గిరి చేతులమీదుగా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా నిర్వహించే గణేష్ ఉత్సవాల సందర్భంగా మండపాలలో ధూప దీప నైవేద్య ఖర్చులకు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఒక్కొక్క విగ్రహానికి రూ.5116 రూపాయల చొప్పున అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 19 గణేష్ మండపాలకు ఒక్కొక్క మండపానికి 5116 రూపాయల చొప్పున మొత్తం 97,204 రూపాయలను అందించి ఈ ఉత్సవాలను ప్రజలందరూ భక్తిశ్రద్ధలతోటి సంతోషకర వాతావరణం లో జరుపుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌విఐ రాష్ట్ర నాయకులు బొంగర్ల వినోద్,మాజీ ఎంపిటిసి గంజి శ్రీనివాస్,గ్రామ శాఖ అధ్యక్షులు పుట్టల పెద్ద వెంకన్న,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రైవేటు ఉద్యోగాలకు ప్రభుత్వ ప్రచారం చేయడం విడ్డూరం

**ప్రజాపక్షం/నడిగూడెం :** ప్రైవేటు ఉద్యోగాలకు ప్రభుత్వం ప్రచారం చేయడం విడ్డూరంగా ఉందని బిఆర్ఎస్ సమన్వయ సమితి సభ్యులు అనంతుల ఆంజనేయులు అన్నారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం తుమ్మితే ఊడిపోయే ప్రైవేట్ ఉద్యోగాలకు భారీగా ప్రచారం నిర్వహించడం ఏమిటని ప్రశ్నించారు. ఈనెల 19న కోదాడలో నిర్వహించే జాబ్‌మేళాకు ప్రభుత్వ ఉద్యోగులు ప్రచారం నిర్వహించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపర్చిన నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేటికి నెరవేర్చలేదన్నారు. నిరుద్యోగుల నుండి వ్యతిరేకత రావడంతో జాబ్‌మేళాల పేరుతో తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. గత హుజూర్‌నగర్ నియోజక వర్గంలో జాబ్‌మేళా నిర్వహించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన పాలకులు ఎంత మందికి ఉద్యోగాలు ఇప్పించారో చెప్పాలని డిమాండ్ చేశారు. జాబ్‌మేళాల పేరుతో నిరుద్యోగులను తప్పుదోవ పట్టించకుండా ఆయా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో గ్రామ శాఖ అధ్యక్షులు బోనగిరి ఉపేందర్, నాయకులు నాగేశ్వర్ రావు, ఎస్‌కె సలీం, దున్న రవి, ఎస్‌కె గౌస్, మేకల వీరబాబు పాల్గొన్నారు.





## అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలి

**ప్రజాపక్షం/నేరేడుచర్ల :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని బిఆర్ఎస్ నాయకులు రాపోల్ నవీన్ కుమార్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ముందు బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో ఫేస్ వన్ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితాలో పేర్లు వచ్చిన వాళ్ళను పక్కకు పెట్టి తమకు ఇష్టం వచ్చిన వారిని జాబితాలో చేర్చి నిజమైన పేదలకు అర్హులైన వారికి అన్యాయం జరుగుతుందని ఆరోపించారు. అనంతరం ఇంచార్జి ఎంపిడిఓ పద్మకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధాన కార్యదర్శి ఎల్లబోయిన లింగయ్య యాదవ్, సర్పంచ్‌లు నర్సింగ్ చిన్న సోమయ్య, చింతకుంట్ల వీరారెడ్డి, నాయకులు తకెళ్ల నాగార్జున, షేక్ నాగుల్ మీరా, మహబూబ్ అలీ పాల్గొన్నారు.

## గంజాయికి దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** గంజాయి,డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని చౌటుప్పల్ సిఐ మన్మథకుమార్ అన్నారు. మండలంలోని అంకిరెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం రాత్రి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిషేదిత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు బానిసై జివితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.అదేవిధంగా సైబర్ నేరాగాళ్ళ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నర్సిరెడ్డి, గ్రామ సర్పంచ్ సుర్వి మల్లేష్,ఉపసర్పంచ్ వల్లందాసు మహేష్,వార్డు సభ్యులు ముద్దం లింగస్వామి,అనూషమహేష్,వెంకటేష్,అండాలుషేట్టయ్య,వెంకటేష్,గ్రామస్తులు పర్రె శ్రీనివాస్‌రెడ్డి,రేణుక,మల్లేష్,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దస్రునాయక్ కుటుంబానికి జాలే నర్సింహారెడ్డి అండ

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం బుడ్డోనితండాకు చెందిన కాంగ్రెస్ కార్యకర్త నేనావత్ దస్రు నాయక్ రెండు రోజుల క్రితం విద్యుత్ షాక్‌తో మరణించిన విషయం తెలుసుకున్న పిసిసి సభ్యులు, పిఏసిఎస్ చైర్మన్ జాలే నర్సింహారెడ్డి బుధవారం దస్రునాయక్ స్వగ్రామానికి వెళ్ళి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం జాలే నర్సింహారెడ్డి దస్రునాయక్ కుటుంబానికి రూ. 25వేలను ఆర్థిక సహాయంగా అందజేసి, దస్రునాయక్ పిల్లల చదువులకు అయ్యే ఖర్చులను తానే భరిస్తానని హామీ ఇచ్చారు. దస్రునాయక్ కుటుంబానికి అండగ నిలబడిన జాలే నర్సింహారెడ్డికి దస్రునాయక్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి పార్వతి, సర్పంచ్ చిట్టెమ్మ లాల్‌సింగ్, బాలు, వెంకటయ్య, యాదయ్య, బాలు, డైరెక్టర్ అంకులయ్య, తిరుపతిరెడ్డి, వెంకటయ్య, వార్డు సభ్యులు వెంకటాచారి, ఆంజనేయులు, బలరాం, కిష్టయ్య తదితరులు ఉన్నారు.





## సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలి

ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : తెలంగాణ చరిత్రలో కీలకమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహించాలని బిజెపి మండల శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు మండల తహశీల్దార్‌కు బుధవారం వినతిపత్రం సమర్పించి తమ డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. నిజాం పాలన నుంచి విముక్తి పొందిన చారిత్రక ఘట్టాన్ని అధికారికంగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాళ్లపల్లి మధు, అన్నారం సర్పంచ్ సుందరి రామారావు, మండల జనరల్ సెక్రటరీ గుడుపురి శ్రీనివాస్, యాదయ్య, ఇసుకపల్లి రవి, గార్నె వెంకన్న పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం



ప్రజాపక్షం/చింతలపాలెం : ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటాలు ఉధృతం చేస్తామని ఆలిండియా రైతు సంఘం అధ్యక్షులు విజ్జు కృష్ణన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అమరుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి అమరుల త్యాగాల వాస్తవ చరిత్రను పాలకులు పాఠ్యపుస్తకాల్లో సమగ్రంగా చేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి బి. వెంకట్, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షులు పి. సుదర్శన్, నాయకులు తీగల సాగర్, చింతలపాలెం గ్రామ సర్పంచ్ కందుల రామకోటిరెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల జర్నలిస్టు ఫోరం జిల్లా కో కన్వీనర్‌గా శ్రీనివాసరెడ్డి

ప్రజాపక్షం/నందికొండ: తెలంగాణ ఉద్యమకారుల జర్నలిస్టు ఫోరం జిల్లా కోకన్వీనర్‌గా దాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నియమితులయ్యారు. బుధవారం నాగార్జునసాగర్ హిల్‌కాలనీలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కర్ణ బ్రహ్మానందరెడ్డి నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయనకు నియామక పత్రాన్ని అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ ఈ నెల 27న ఆదివారం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సమీపంలోని లక్ష్మీనరసింహ ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం 9వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి ఉద్యమకారులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



## సిఎల్ పోరాట పటిమ మరువలేనిది



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో చామల లచ్చయ్య (సిఎల్) పోరాట పటిమ మరువలేనిదని నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ, ఖమ్మంపాటి అంతయ్యలు అన్నారు. బుధవారం సిపిఐ సీనియర్ నాయకులు చామల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట 78వ వార్షికోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆయన ఇంటి వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, పేదల హక్కుల కోసం, నైజాం రాచరిక వ్యవస్థ నిర్మూలన కోసం, గ్రామీణ భూస్వామ్య దొరల దౌర్జన్యాల అంతం కోసం జరిగిన మహత్తర సాయుధ రైతాంగ పోరాటంలో చేసిన కృషి అనిర్వచనీయమన్నారు. అమరుల ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. దంతాల రాంబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ అనంతుల మల్లేశ్వరి, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, నీలా శ్రీనివాస్, సముద్రాల మనోహర్, అయినాల సుధాకర్, దంతాల పద్మరేఖ, ఎడెల్లి శ్రీకాంత్, ఎండి పాషా, కృష్ణ, దీకొండ శ్రీనివాస్, సివిల్ సప్లై నాయకులు వెంకన్న, శంకర్ కార్మికులు పాల్గొన్నారు.

## పోరాట యోధుల స్ఫూర్తిని కొనసాగిస్తాం



ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తిని కొనసాగిస్తామని ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు. బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న పోరు వనితల స్ఫూర్తి యాత్ర మండలంలోని బాలెంల గ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ప్రారంభమైన పోరాటం అనంతరం విస్తృత ప్రజా ఉద్యమంగా మారిందన్నారు. భూస్వామ్య దోపిడికి వ్యతిరేకంగా దున్నే వాడికే భూమి అనే నినాదంతో మహత్తరమైన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం సాగిందని తెలిపారు. గ్రామంలో భారీ మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్మారక స్తూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్ అరుణజ్యోతి, ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి బుగ్గవీటి సరళ, కెవిఎన్ ఆశలత, జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి, మట్టిపెల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, జూలకంటి విజయలక్ష్మి పాల్గొన్నారు.

## వారాహి హెల్పింగ్ హ్యాండ్స్ ముందుండాలి



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : పేదవారికి సహాయం చేయడంలో వారాహి హెల్పింగ్ హ్యాండ్స్ ముం దుండాలని జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు మొరిశెట్టి లక్ష్మిది, ప్రముఖ వైద్యులు, 18వ వార్డు కౌన్సిలర్ పూర రామ్మూర్తి యాదవ్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్‌లో వారాహి హెల్పింగ్ హ్యాండ్స్ నూతన కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులకు విద్యతోపాటు పేదలకు వైద్య సహాయం అందించడం అభినందనీయమన్నారు. ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాలను అలవర్చుకోవాలని కోరారు. వారాహి హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షులు మహంకాళి రవీందర్ రావు మాట్లాడుతూ పేదలకు సేవ చేయడంలో వారాహి హెల్పింగ్ హ్యాండ్స్ ముందుంటుందన్నారు. దీనిని రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉప్పల చంద్రశేఖర్, గౌరవ సలహాదారులు రాచకొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు చల్లా సత్యనారాయణ, కార్యదర్శి ఖమ్మంపాటి రాంబాబు, కోశాధికారి బచ్చు పురుషోత్తంతోపాటు పలువురు పాల్గొన్నారు.

## గిరిజనులకు భూములు కేటాయించి న్యాయం చేయాలి



ప్రజాపక్షం/దేవరకొండ; దేవరోనితండాకు చెందిన గిరిజనులు తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూముల నుండి తొలగించకుండా వారికి న్యాయం చేయాలని బిఆర్ఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు రమావత్ దస్రునాయక్ ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం దేవరకొండ సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసి ఆయన మాట్లాడుతూ కొండమల్లేపల్లి మండల పరిధిలోని దేవరోని తండాకు చెందిన గిరిజన కుటుంబాలు తమ తండా పరిధిలోని భూముల్లో ఎన్నో సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. గుమ్మడివల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 86లో ఉన్న భూముల్లో తమకు అనుకూలంగా ఉన్న భూమిని కేటాయించాలని ఆయన కోరారు. తమ కుటుంబాలు తరతరాలుగా భూమిని సాగుచేసుకుంటూ జీవిస్తున్నప్పటికి ఇప్పటి వరకు వేరే భూమిలోకి మార్చడానికి అధికారులు చూస్తున్నారని ఆయన అన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులకు ఇప్పటికే పిటిషన్ అందజేశామని, గిరిజన భూములకు సంబంధించిన అంశాలపై న్యాయపరమైన సహాయం పొందేందుకు జీటి లాయర్‌ను కలవాలని సూచించినట్లు తెలిపారు. అధికారులు సమస్యను పరిశీలించి న్యాయబద్ధంగా పరిష్కరించి గిరిజన కుటుంబాలకు న్యాయం చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగం, గోవింద్, రవీందర్, శంకర్, గోపాల్, వినోద్, కుమార్, బిక్షం, బాను, శ్రీనివాస్, నర్సింహారావు, రవి తదితరులు ఉన్నారు.

## మండల స్థాయి సమావేశం

ప్రజాపక్షం/నేరేడుచర్ల : మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఇంచార్జి ఎంపిడిఓ లక్ష్మి అధ్యక్షతన మండల స్థాయి అధికారులు, సర్పంచులు సమావేశం నిర్వహించారు. రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని పెంచికల్‌దిన్నె, దాచారం సర్పంచులు సమావేశ దృష్టికి తీసుకువచ్చారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో జాప్యంలో అధికార, ప్రతిపక్ష ప్రజాప్రతినిధుల మధ్య తీవ్ర వాగ్వివాదం చోటుచేసుకుంది. ప్రజలకు ప్రభుత్వ పథకాలు ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశానికి సగం మంది సర్పంచులు గైర్హాజరయ్యారు. మండలంలోని 19 గ్రామ పంచాయితీలకు సంబంధించి అత్యంత కీలకమైన, అభివృద్ధి కార్యక్రమాలకు సమీక్షకు కేవలం కొద్దిమంది ప్రజాప్రతినిధులు, శాఖాధికారులు మాత్రమే హాజరయ్యారు. ఎలాంటి ఏజెండా లేకుండానే సమావేశం ముగిసింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సైదులు, మండల స్థాయి అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం తీసుకోవాలి



ప్రజాపక్షం/గుండాల; యాదాద్రి భువనగిరి జిల్లా స్త్రీలు ఆరోగ్య పరిరక్షణ కోసం ఎక్కువ మోతాదులో పౌష్టికాహారం తీసుకోవాలని మోత్కూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ యాక్‌పాషాబేగం సూచించారు. బుధవారం మండల పరిధిలోని సుద్దాల గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన పోషక మాసం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గర్భిణిలు, బాలింతలు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఆకుకూరలు, పండ్లు, పాలు, గుడ్లు తినాలని, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు గత పోషకాహారం తినాలని, రాగులు, సజ్జలు, జొన్నలు,తైదలు, మొక్కజొన్నలు, మినుములు, పెసర్లు, శనగలు, పల్లీలు లాంటి బలమైన ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కరుణ, ఏఎన్ఎం రజియా, అంగన్‌వాడీ టీచర్ మౌనిక, ఆశా కార్యకర్తలు రమాదేవి, శోభరాణి, వివిఏ మంజుల, గర్భిణిలు, బాలింతలు పాల్గొన్నారు.

## హిందీ పక్షోత్సవాలు ప్రారంభం



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) నల్గొండ డివిజనల్ కార్యాలయంలో హిందీ పక్షోత్సవాలు 2026 ఘనంగా ప్రారంభమయ్యాయి.సెప్టెంబర్ 14 నుంచి 30 వరకు నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో ఉద్యోగుల్లో హిందీ భాషపై ఆసక్తిని పెంపొందించేందుకు వివిధ పోటీలు నిర్వహించనున్నారు. డివిజనల్ మేనేజర్ సువీన్ కుమార్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ కార్యాలయ కార్యకలాపాల్లో హిందీ వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన ఆవశ్యకతను వివరించారు.అధికారులు,ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆకాంక్షించారు.రాఘవేంద్ర సింగ్ మాట్లాడుతూ హిందీ విభాగం చేస్తున్న కృషిని అభినందించారు.పక్షోత్సవాల్లో భాగంగా హిందీ నోటింగ్ డ్రాఫ్టింగ్,ఖాళీల పూరణ, వ్యాసరచన, అనువాదం,హిందీ సినిమా జ్ఞాన్ మంచ్,క్విజ్ వంటి పోటీలు నిర్వహించనున్నారు.సెప్టెంబర్ 30న బహుమతి ప్రదానోత్సవంతో ముగియనున్నాయి.కార్యక్రమంలో మేనేజర్లు కాశిరెడ్డి,పవన్,ఆదిమల్ల శంకర్,కల్లెసెల్వి,సుమలత,ధీరజ్,రామకృష్ణ, ఉద్యోగులుమమత,స్వాతి,సతీష్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,రూప,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాపక్షం/అర్వపల్లి : అర్వపల్లి శ్రీయోగానంద లక్ష్మి నృసింహ స్వామి దేవాలయ పాలకమండలి సభ్యుల నియామకానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ యం. హన్మంతరావు ఉత్తర్వులు జారీ చేశారు. నేరచరిత్ర లేనటువంటి, దేవాలయం నుంచి ఎలాంటి లబ్ధిపొందని ఔత్సాహికులు నోటిఫికేషన్ వెలువడిన నాటి నుండి 20 రోజుల్లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.



## నాగార్జునసాగర్ ఎడమ కాలువలో మృతదేహం

**ప్రజాపక్షం/వేములపల్లి:** నాగార్జునసాగర్ ఎడమ కాలువలో బుధవారం గుర్తుతెలియని మృతదేహం లభ్యమయింది స్థానికులు తెలిపిన సమాచారంతో ఎస్‌ఐ వెంకటేశ్వర్లు అక్కడికి చేరుకొని మృతదేహం మహిళదిగా గుర్తించారు.అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మృతురాలు ఎత్తు అయిదు అడుగుల ఉంటుందని బూడిద రంగు టాప్ బ్రౌన్ రంగు పాయింటు వేసుకుని ఉన్నట్లు తెలిపారు.వివరాలు ఆచూకీ తెలిసిన వారు వేములపల్లి పోలీస్ స్టేషన్ ను సంప్రదించాలని అన్నారు.

## వెంకటయ్య మృతికి సంతాపం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు గోటి వెంకటయ్య యాదవ్ మృతిచెందారు.ఆయన భౌతికకాయంపై తెలంగాణ శాసన మండలి మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్‌లు వెంకటయ్య యాదవ్ భౌతికకాయాన్ని కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్‌రెడ్డి,కొర్లపాడు మాజీ సర్పంచ్ కుమ్మరి నాగయ్య, సీనియర్ నాయకులు ఉపేందర్‌రెడ్డి,సైదులు,ఉపేందర్ రావు,లింగరాజు,అంజయ్య,లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## 18న అమరజీవి కామ్రేడ్ పల్లా సుధీర్‌రెడ్డి సంస్మరణ సభ

**ప్రజాపక్షం/దేవరకొండ;** సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దేవరకొండ మాజీ ఎంపిపిలు పల్లా నర్సింహారెడ్డి సులోచన దంపతుల కుమారుడు అమరజీవి కామ్రేడ్ పల్లా సుధీర్‌రెడ్డి సంస్మరణ సభ 18న శుక్రవారం పడమటిపల్లి గ్రామంలో జరగనుంది. ఈ సంస్మరణ సభకు ప్రముఖులు, పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు హాజరుకానున్నారు.

## విఘ్నేశ్వరునికి పూజలు

**ప్రజాపక్షం/చండూరు:** వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని చండూరు మున్సిపాలిటీలోని 8వ వార్డు భగత్‌సింగ్ నగర్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి బుధవారం మండల ప్రింట్ మీడియా అధ్యక్షుడు గంట శ్రీనివాస్ విజయ దంపతులు ఘననాధుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి భావండ్ల కొండయ్య , ఏకాలపు రామచంద్రం, పాలకూరి ప్రవీణ్ , ఏకాలపు సుధాకర్ , వంశీ , గంట శివశంకర్ పాల్గొన్నారు.



# తమ్ముడపల్లిలో భూముల రీ-సర్వే వేగవంతం



**ప్రజాపక్షం/మర్రిగూడ:** భూ రికార్డులను ఆధునీకరించడంతో పాటు భూముల హద్దులు,విస్తీర్ణం, సర్వే నంబర్లలో స్పష్టత తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూముల రీసర్వే ప్రక్రియ వేగంగా సాగుతోంది.ఇందులో భాగంగా మర్రిగూడ మండలం తమ్ముడపల్లి గ్రామంలో గ్రామ పాత నక్షా నిర్ణయ ప్రక్రియను అధికారులు చేపట్టారు. నిజాం కాలం నాటి పాత మ్యాపులు, భూ రికార్డులను ప్రామాణికంగా పరిశీలిస్తూ ప్రస్తుత భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా కొత్త డిజిటల్ మ్యాప్ రూపకల్పనకు చర్యలు చేపట్టారు.ఈ ప్రక్రియ పూర్తయితే గ్రామ భూముల వివరాలు డిజిటల్ రూపంలో అందుబాటులోకి వస్తాయని, దీంతో హద్దుల గుర్తింపు, రికార్డుల నిర్వహణలో పారదర్శకత పెరుగుతుందని అధికారులు తెలిపారు. భవిష్యత్తులో భూ వివాదాల నివారణకు ఈ డిజిటల్ మ్యాపులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.పాత నక్షా నిర్ణయ కార్యక్రమాన్ని మండల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ పర్యవేక్షించగా,సర్వేయర్ స్వప్న క్షేత్రస్థాయిలో పరిశీలనలు నిర్వహించారు. కార్యక్రమంలో తమ్ముడపల్లి సర్పంచ్ కమ్మచిచ్చు వెంకటేష్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన



**ప్రజాపక్షం/నాంపల్లి:** ప్రయాణంలో నిమిషం ఆలస్యమైనా పర్వాలేదు కానీ ప్రాణాల కంటే ఏదీ ముఖ్యం కాదని, ప్రతి ఒక్కరూ అరైవ్ అలైవ్ నినాదాన్ని స్ఫూర్తిగా తీసుకుని నిబంధనలు పాటించి సురక్షితంగా ఇళ్లకు చేరాలని ఎస్ఐ కె.లింగారెడ్డి కోరారు. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని బస్టాండ్ వద్ద ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రమాదాల నివారణ,వాహనదారుల్లో సురక్షిత ప్రయాణంపై అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.నాంపల్లి పరిసర ప్రాంతాల్లోని ప్రధాన కూడళ్ల వద్ద ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా నాణ్యమైన హెల్మెట్ ధరించాలని,కార్లలో ప్రయాణించేవారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.మద్యం సేవించి వాహనం నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్, అతివేగం, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడటం వల్ల జరిగే అనర్థాలను వివరించారు.సిగ్నల్ జంపింగ్, స్టాప్ లైన్ ఉల్లంఘనలు చేయకుండా క్రమశిక్షణతో వాహనాలు నడపాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డీటీఆర్సీ హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు,రాజు,పోలీస్ సిబ్బంది,యువత,స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమానికి పెద్ద దిక్కును కోల్పోయాం



**ప్రజాపక్షం/నకిరేకల్ :** ప్రజా ఉద్యమానికి ఓ పెద్ద దిక్కును కోల్పోయామని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి,రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి,నారి అయిలయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల అన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు,న్యాయవాది బి.ప్రకాష్‌రావు బుధవారం ఉదయం 6 గంటలకు హైదరాబాద్‌లోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతదేహాన్ని మంగళపల్లిలోని స్వగృహానికి తీసుకురాగా మండల కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించి అంతిమయాత్ర నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నిస్వార్థ ప్రజాసేవకుడు,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు.కల్లు రామచంద్రారెడ్డి కాలం నుంచి నాటి ఎమ్మెల్యే నర్రా రాఘవ రెడ్డితో కలిసి ప్రాంతంలో పార్టీ బలోపేతానికి ప్రకాష్ రావు విశేష కృషి చేశారని నాయకులు తెలిపారు.

ప్రముఖుల నివాళులు: ఆయన మృతదేహాన్ని టి పిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్.బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు డాక్టర్ చెరుకు సుధాకర్ తదితరులు నివాళులర్పించారు.ఆయన అంతిమయాత్రలో ఆపార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చిన్న వెంకులు మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ ఘనంగా నివాళులర్పించారు.

## ఖమ్మంలో ఎఐకెఎంఎస్ జాతీయ మహాసభలు

**ప్రజాపక్షం/నకిరేకల్:** ఈనెల 28,29,30 తేదీల్లో ఖమ్మంలోనిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) 4వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంబటి చిరంజీవి పిలుపునిచ్చారు.బుధవారం నకిరేకల్ మెయిన్ సెంటర్‌లో మహాసభల పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు,వ్యవసాయ కూలీల సమస్యల పరిష్కారానికి సమరశీల ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ నెల 28న ఖమ్మంలో భారీ ప్రజా ప్రదర్శన,బహిరంగ సభ,29,30 తేదీల్లో జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.14 రాష్ట్రాల నుంచి ప్రతినిధులు పాల్గొంటారని, రైతులు, కార్మికులు, కూలీలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.ఈకార్యక్రమంలో ఆసంఘం జిల్లా కోశాధికారి పుట్ట సత్తయ్య,నాయకులు శంకర్,చిత్రాల శేఖర్,వెంకన్న, సూరయ్య, మల్లన్న,శ్రవణ్,భిక్షం, భీమయ్య,సోమయ్య పాల్గొన్నారు.

## చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/నార్కెట్‌పల్లి:** మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ జెర్రిపోతుల భరత్ కుమార్ 22 మంది లబ్ధిదారులకు రూ. 22,24,552 విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుధాకర్ ,మండల పార్టీ అధ్యక్షుడు గాయం శ్యామ్ సుందర్ రెడ్డి,నాయకులు ఐతరాజు యాదయ్య, సట్టు సత్తయ్య, మహేష్ యాదవ్,పుల్లెంల అచ్చాలు,బింగి కొండయ్య,వివిధ గ్రామాల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## బాధితుడికి ఎల్‌ఒసి అందజేత

**ప్రజాపక్షం/నాంపల్లి:** మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన సింగం పుల్లయ్య మెడ నరాల సమస్యతో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వైద్య ఖర్చుల నిమిత్తం సహాయం కోసం కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే రూ. 1.25లక్ష విలువైన ఎల్ఓసీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేయించారు.ఎల్ఓసీ అందజేయడంతో బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# స్వాతంత్ర్య సమరయోధుడికి ఘనంగా శత వసంత పుట్టినరోజు వేడుకలు




**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల కేంద్రానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు పొనుగోటి మాధవరావు 100వ పుట్టినరోజు వేడుకలను బంధువులు,కుటుంబ సభ్యులు,చిరకాల మిత్రులు ఘనంగా నిర్వహించారు.1947/48లో కాంగ్రెస్ పార్టీలో చేరిన మాధవరావు నిజాం నిరంకుశ పాలనకు,రజాకార్ల,భూస్వాముల దోపిడీ,వెట్టిచాకిరికి వ్యతిరేకంగా తన ఇద్దరు స్నేహితులతో కలిసి చలకుర్తి,ఏలేశ్వరం,మాచర్ల ప్రాం తాల్లో పోరాడారు.అనంతరం ఉమ్మడి మర్రిగూడ కొండూరు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా మూడు సార్లు గెలిచి ప్రభుత్వ ఆసుపత్రి,హైస్కూల్ తీసుకువచ్చి మంచి గుర్తింపు పొందారు.చింతపల్లి బ్లాక్ కోఆప్షన్ మెంబర్‌గా కూడా ఎన్నికయ్యారు. శత వసంత పుట్టినరోజు సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో కుమారులు పొనుగోటి యాదగిరిరావు,పొనుగోటి కిషన్ రావు,అనంతరెడ్డి,చలపతిరావు, విజయ రామారావు,పాల్వాయి రామ్ రెడ్డి,జగత్ రెడ్డి,బందయాదయ్య,కొండయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.